


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 20-09-2023 సంపుటి : 05 సంచిక : 22 పేజీలు : 8 వెల : రూ 3-00

# రాష్ట్రాన్ని దోచుకున్న ఘనుడు చంద్రబాబు

**దోచుకో ..దాచుకో అన్నదే వారి విధానం**
**సీమ కష్టాలు తెలిసే ప్రాజెక్టుల పూర్తికి కృషి**
**హంద్రీనీవాతో సమస్యలకు ఇక చెల్లుచీటి**
**ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



నంద్యాల,సెప్టెంబర్19(ఆర్ఎన్ఎ): రాయలసీమ నీటి కష్టాలు నాకు తెలుసు కాబట్టే సాగునీరు, తాగు నీరు అందించే చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. నీటి విలువ, సీమ కష్టాలు తెలిసిన ప్రభుత్వం మనది అని అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోలేదని ప్రజలకు గుర్తు చేశారు. చంద్రబాబు ఉద్దేశ్యం రాష్ట్రాన్ని దోచుకోవడం. దోచుకున్నది వీళ్లతో పంచుకోవడం. అలా పంచుకుంటే ప్రశ్నిస్తా.. ప్రశ్నిస్తా అన్నవాడు ప్రశ్నించే ప్రసక్తే ఉండదు. ఇవన్నీ ఆ పత్రికలు రాయవు. చంద్రబాబు ఎంత దారుణంగా పాలన చేసి బ్రహ్మండంగా చేసిందని చెబుతుంది. ఇలా దుర్మార్గమైన ఆలోచనతో చేసిందే చంద్రబాబు పాలనంతా. టీడీపీ హయంలో జరిగిదంతా.. దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడం. దోచుకోవడం గ్రామస్థాయిలో? జన్మభూమి కమిటీలో ప్రారంభమైతే.. చివరకు దత్తపుత్రుడి షేరింగ్‌తో ఎండ్ అవుతుందన్నారు. రాయలసీమ నీటి కష్టాలు నాకు తెలుసు. కరువు జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నాం. కర్నూలు, నంద్యాల జిల్లాలకు మెట్ట ప్రాంతాలకు సాగు నీరు అందుతుంది. లక్కసాగరం పంప్‌హౌస్ ద్వారా 77 చెరువులకు నీరు అందుతుంది. హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి చెరవులకు నీటి కేటాయింపు జరిగింది. గత ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోలేదు. ఎన్నికలకు 4 నెలలకు ముందు చంద్రబాబు జీవోలు, శంకుస్థాపనలు చేశారు. ప్రాజెక్ట్ కోసం భూమిని కూడా కొనుగోలు చేయలేదు. కేవలం టెంకాయలు కొట్టడానికి ఏదో నామ మాత్రంగా 8 ఎకరాలు కొనుగోలు చేశారు. నా సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూశాను. అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలు తీర్చేందుకు చర్యలు తీసుకున్నాను. కరువుతో అల్లాడుతున్న సీమకు మంచి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. హంద్రీనీవాను దివంగత మహానేత వైఎస్సార్ పూర్తి చేశారు. ఆ మహానేత బిడ్డ హయాంలో ప్రజలకు మంచి జరుగుతోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టల పూర్తికి చర్యలు తీసుకున్నాం. రూ. 253 కోట్లతో ప్రాజెక్టను పూర్తి చేశాం. డోన్, పత్తికొండ నియోజకవర్గాలకు మంచి జరుగుతుంది. గత ప్రభుత్వం ప్రాజెక్టలను పట్టించుకోని పరిస్థితి ఉండేది. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ లిఫ్ట్ పనులు చేపట్టాం. వెలుగొండ ప్రాజెక్ట్‌ను వడివడిగా పూర్తి చేస్తున్నాం. రెండో టన్నెల్ పూర్తి చేసి అక్టోబర్‌లో ప్రారంభిస్తున్నాం. కరువుతో అల్లాడుతున్న సీమకు మంచి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడిచారు. గతంలో ఇదే బడ్జెట్. అప్పటి కంటే ఇప్పుడు అప్పులు తక్కువ చేశాం. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా గమనించండి. అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి రూ.2లక్షల35వేల కోట్లు జమ చేశాం. గత ప్రభుత్వం ఎందుకు చేయలేకపోయింది?. మా ఊరిలో స్కూళ్లను, ఆసుపత్రులను గమనించండి. వైద్య, విద్య, సంక్షేమంలో మన ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. దొంగల ముఠా అబద్దాలు, మోసాలను ప్రజలు నమ్మవద్దు. ఈ ముఠా రానున్న కాలంలో మరిన్ని అబద్దాలను వడ్డిస్తుంది. మన ప్రభుత్వంలో మంచి జరిగిందా లేదా అన్నది ఆలోచించండి. మీ ఇంట్లో మంచి జరిగిందనుకుంటే మీ బిడ్డను ఆశీర్వదించండన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు సీఎం జగన్. ఈసందర్భంగా హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం డోన్ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికలకు 4 నెలల ముందు చంద్రబాబు జీవోలు, శంకుస్థాపనలతో హడావుడి చేశారే తప్ప చిత్తశుద్ధితో పని చేయలేదని ఆరోపించారు. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు వల్ల డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లో ప్రజలకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

# కొలంబియా యూనివర్సిటీలో ప్రసంగించిన ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



అంతర్జాతీయ వేదిక కొలంబియా యూనివర్సిటీలో ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రసంగించారు.ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాత్మక మార్పులు ఫలితాన్నిస్తున్నాయి.విద్యారంగంలో తీసుకువచ్చిన మార్పులు అంతర్జాతీయ వేదికలపై విద్యార్థుల రూపంలో ప్రతిబింబిస్తున్నాయి. ఎల్లలు దాటి ప్రపంచ ప్రఖ్యాతిని పొందుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్పెషల్ స్టోరీ.పదిరోజుల అమెరికా పర్యటన కోసం న్యూయార్క్ చేరుకున్న ఏపీ విద్యార్థుల బృందం మొదటి రోజు ఐక్యారాజ్య సమితిలో సస్టైనబుల్ డెవలప్ మెంట్ యాక్షన్ వీకెండ్ లో పాల్గొన్నారు. మరుసటి రోజు ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన అమెరికా న్యూయార్క్ లోని కొలంబియా యూనివర్సిటీలో జరుగుతున్న "ఎడ్యుకేట్ ఏ చైల్డ్", జూ ట్రాన్స్ఫర్మింగ్, యూత్-లెడ్ ఇన్నోవేషన్, గ్లోబల్ సిటిజన్‌షిప్ ఎడ్యుకేషన్ సమ్మిట్ సెమినార్ లో యునైటెడ్ నేషన్స్ మెంబర్ ఉన్నవ షకిన్ కుమార్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి విద్యావేత్తలు, ప్రొఫెసర్ల ముందు ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్కరణల గురించి అంతర్జాతీయ వేదికపై మాట్లాడారు మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు.అందరూ చదువుకోవాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్‌లో అక్షరాస్యత పెంచే విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకు వస్తున్న సంక్షేమ పథకాల్లో ముఖ్యమైన నాడు నేడు పథకం ద్వారా లబ్ధి పొంది చదువుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన మేలు అంతర్జాతీయ వేదికలపై చాటి చెప్తున్నారు. కొలంబియా యూనివర్సిటి డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ రాధికా అయ్యాంగార్ నిరుపేదల విద్యార్థుల ఉన్నత చదువుల కోసం వైఎస్ జగన్ చేస్తున్న సేవలను కొనియాడారు. వైఎస్ జగన్ చేస్తున్న పేదరిక నిర్మూళన అందరికి విద్యా, వైద్యం కల్పిస్తున్న విధానం ఎంతో ఆకర్షించిందని ఆమె అన్నారు. కొలంబియా యూనిర్సిటి సెమినార్ లో పాల్గొన్న విద్యార్థులు తాము భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జగనన్న విదేశీ విద్య ద్వారా అమెరికాలో చదువుకుంటామని తమ అభిప్రాయాన్ని కొలంబియా యూనివర్సిటీలో ప్రంపంచ స్థాయి విద్యావేత్తల ముందు చెప్పారు. దీనికి విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు సీఎం జగన్ పరామర్శ


గుంటూరు: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. మంగళవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రికి వెళ్లి గవర్నర్ ఆరోగ్య స్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారాయన.తీవ్ర కడుపు నొప్పితో సోమవారం మణిపాల్ ఆస్పత్రిలో గవర్నర్ నజీర్ చేరిన సంగతి తెలిసిందే. ఆపై వైద్య పరీక్షల్లో అపెండిసైటిస్‌గా నిర్ధారణ కావడంతో వైద్యులు సర్జరీ చేశారు. ఆపై ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని బులిటెన్ విడుదల చేశారు వైద్యులు.ఇక తిరుమల బ్రహ్మోత్సవాలతో పాటు తిరుపతిలో పలు అభివృద్ధి పనుల్లో



సోమవారం బిజీగా ఉన్న సీఎం జగన్.. అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు గవర్నర్ నజీర్ ఆరోగ్యంపై ఆరా తీస్తూ వచ్చారు. ఈ క్రమంలో ఇవాళ డోన్ పర్యటన ముగించుకుని నేరుగా ఆస్పత్రికే చేరుకున్నారాయన.

# చంద్రబాబు క్వాష్ పిటిషపై ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వు!

అమరావతి: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో వాదనలు ముగిశాయి. మధ్యాహ్నం 12గంటల నుంచి దాదాపు ఐదు గంటల పాటు వాదనలు కొనసాగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. ఐదుగురు న్యాయవాదులు ఈ కేసులో వాదనలు వినిపించారు. సుదీర్ఘంగా కొనసాగిన వాదనల్లో పలు కీలక అంశాలను న్యాయవాదులు ప్రస్తావించారు .అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ, 409.. అసలు ఈ కేసులో




అవకతవకలు జరిగాయా? లేదా? డబ్బులు పోయాయని ఒకవైపు సీఐడీ ఆరోపిస్తున్నప్పటికీ.. అసలు ఆ డబ్బులు ఎక్కడికి వెళ్లింది? అసలు ఇందులో మొత్తం వాల్యూని అంతా ఖర్చు పెట్టడం, నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఇప్పటికీ తెరిచే ఉండటం, దాంట్లో శిక్షణ సైతం కొనసాగిస్తుండటం తదితర అనేక అంశాలను చంద్రబాబు తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# ఏపీ వ్యాప్తంగా తెదేపా నేతల నిరసనలు..

## ఎక్కడికక్కడ పోలీసుల అడ్డగింత

అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కుతున్న వారిపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారు. నిరసన కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, పాదయాత్రలు, ర్యాలీలు నిర్వహించాలని తెదేపా నిర్ణయించింది.మంగళవారం ఆయా నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న వారిని పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలను గృహనిర్బంధం చేశారు. పోలీసుల వైఖరిపై తెదేపా నేతలు మండిపడుతున్నారు.గుంటూరులో ర్యాలీ నిర్వహించి పూజలు చేయాలని తెదేపా నేతలు ఏర్పాట్లు చేశారు. అయితే నిరసనలకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకుంటున్నారు. శారదా కాలనీ ఆర్చ్ సెంటర్ నుంచి నాజ్ సెంటర్‌కు వెళ్లే దారిలో భారీగా బలగాలు మోహరించారు. బారికేడ్లు ఏర్పాటు చేశారు. రోడ్డుపైకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెదేపా నేతలు నక్కా ఆనంద్‌బాబు, డేగల ప్రభాకర్, నన్నపనేని రాజకుమారి, జీవీ ఆంజనేయులును గృహనిర్బంధం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారని తెదేపా నేతలు మండిపడ్డారు. చంద్రబాబుకు బెయిల్ రావాలని ప్రార్థించే హక్కు కూడా లేదా అని నిలదీశారు. ఎన్ని ఆంక్షలు విధించినా ర్యాలీకి వెళ్లి తీరుతామని స్పష్టం చేశారు.చంద్రబాబు అరెస్టను నిరసిస్తూ వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్టలో పాదయాత్రకు సిద్ధమైన తెదేపా నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరం నుంచి రామాలయం వరకు పాదయాత్రకు సిద్ధమవగా.. అనుమతి లేదంటూ కడప డీఎస్పీ షరీఫ్ అభ్యంతరం తెలిపారు. దీంతో కడప-రేణిగుంట రహదారిలో తెదేపా నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ



విశాఖ జిల్లా సింహాచలంలో పూజలు చేసేందుకు వెళ్తున్న తెదేపా నేతలను పోలీసులు అడ్డుకున్నారు. కొండపైకి వెళ్లేందుకు అనుమతి లేదంటూ కిందనే నేతలను అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. చంద్రబాబు క్షేమంగా జైలు నుంచి విడుదల కావాలంటూ సింహాద్రి అప్పన్నకు మొక్కుకునేందుకు వెళ్తే ఆంక్షలు ఏంటని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా చేయటానికి రాలేదని.. దర్శనానికి వస్తే అడ్డగింతలు ఏంటని నిలదీశారు. కొండపై 144 సెక్షన్ ఉందా? అంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బండారు సత్యనారాయణ మూర్తి, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరితో పాటు ఇతర నేతలను బలవంతంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.శ్రీకాకుళం ఏడురోడ్ల కూడలి నుంచి అరసవల్లి వరకు పాదయాత్రకు తెదేపా నేతలు పిలుపునిచ్చారు. ఈనేపథ్యంలో తెదేపా కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం

కర్నూలు/ఓర్వకల్లు, సెప్టెంబర్19:-మంగళవారంఉదయంతిరుపతి రేణిగుంటఎయిర్‌పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకుఉదయం10.10గంటలకు రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు చేరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు,కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, డిఐజి సెంథిల్ కుమార్, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్, కోడుమూరు శాసనసభ్యులు డా .సుధాకర్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ తదితరులు స్వాగతం పలికారు. తిరుగు ప్రయాణంకర్నూలుజిల్లా కృష్ణగిరిమండలం ఆలంకొండ వద్ద రూ.253. 72 కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిం చే కార్యక్రమాన్ని విజయవం తంగా పూర్తి చేసుకొని ఆలంకొండ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో



రాష్ట్ర ముఖ్యమంత్రి ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కుమధ్యాహ్నం2.23గంటలకు చేరుకు న్నారు, అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ నుంచి గన్నవరం ఎయిర్పోర్ట్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుగు ప్రయాణమయ్యారు.

# సంపాదకీయం

బుధవారం 20-09-2023

## ఈ సారైనా మహిళా గట్టెక్కానా...

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో తొలిరోజే మహిళా రిజర్వేషన్ బిల్లు అంశం ప్రస్తావనకు వచ్చింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేయడంతో ఈ సారి గట్టెక్కే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. అటు బిల్లు లోక్‌సభ ఆమోదించాలని కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి కోరారు. దాదాపు మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉంది ఈ బిల్లు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ప్రారంభంకావానికి ముందు రోజు జరిగిన అఖిలపక్ష సమావేశంలో అధికార, ప్రతిపక్ష కూటమికి చెందిన పార్టీల నుంచి ఈ బిల్లుకు మద్దతు లభించింది. మహిళా రిజర్వేషన్ బిల్లును... ఐదు రోజుల ప్రత్యేక సెషన్‌లో ప్రభుత్వ అజెండా జాబితాలో చేర్చనప్పటికీ... తగిన సమయంలో కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. 2010లో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదించబడింది. అది ఇప్పటికీ లాప్ కాలేదు. దీంతో లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడమే మిగిలింది. దేశంలో లింగ విభేధం లేకుండా అందరికి సమాన హక్కులు కలిగి ఉండాలని.. అన్ని మతాలు, వర్గాలు, సంస్కృతులు సమానంగా ఉండాలన్న ఆంక్షతో స్వాతంత్ర్యం సాధించుకున్నాం. కానీ... పురుషుల ఆధిపత్యం ఎక్కువై.. మహిళల ప్రాధాన్యత తగ్గుతూ ఉండటంతో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రాధాన్యత పెరిగింది. మహిళా రిజర్వేషన్ బిల్లు అంటే... లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లోని మొత్తం సీట్లలో 33శాతం లేదా మూడింట ఒక వంతు మహిళలకు రిజర్వ్ చేయాలని ప్రతిపాదిస్తుంది. 33శాతం కోటాలో ఎస్సీ, ఎస్టీలు, ఆంగ్లో-ఇండియన్ల సబ్ రిజర్వేషన్లను కూడా బిల్లు ప్రతిపాదిస్తుంది. ప్రతి సార్వత్రిక ఎన్నికల తర్వాత రిజర్వ్‌డ్ సీట్లను మార్చాలని బిల్లు ప్రతిపాదిస్తోంది. దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం సెప్టెంబర్ 12, 1996న 81వ సవరణ బిల్లుగా లోక్‌సభలో తొలిసారిగా దీనికి ప్రవేశపెట్టింది. అయితే, ఈ బిల్లు సభ ఆమోదం పొందలేదు. లోక్‌సభలో బిల్లు రద్దయ్యింది. అటుపై.. రెండేళ్ల తరువాత, అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 1998లో... 12వ లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టింది. అప్పటి ప్రధాని వాజ్‌పేయి... 1998లో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గట్టిగా వాదించారు. అయితే, అప్పుడు కూడా బిల్లుకు తగిన మద్దతు లభించలేదు. దీంతో లాప్ అయ్యింది. ఇదే వాజ్‌పేయి ప్రభుత్వంలో 1999, 2002, 2003లో తిరిగి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. కానీ అప్పుడూ బిల్లు పాస్ కాలేదు. దాదాపు ఐదేళ్ల తర్వాత, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యుపీఏ-1 ప్రభుత్వం.. మే 6, 2008న రాజ్యసభలో తిరిగి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టింది. మే 9, 2008న బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపారు. స్టాండింగ్ కమిటీ తన నివేదికను డిసెంబర్ 17, 2009న సమర్పించింది. ఈ నివేదికకు 2010, ఫిబ్రవరిలో కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర లభించింది. చివరికి మార్చి 9, 2010న మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో 186-1 ఓట్లతో ఆమోదం పొందింది. అయితే, లోక్‌సభలో మాత్రం ఎప్పుడూ పరిశీలనకు తీసుకోబడలేదు. 2014లో 15వ లోక్‌సభ రద్దవడంతో అక్కడితో ముగిసిపోయింది. ఆ సమయంలో, ఖీఏఆ-సమాజ్‌వాదీ పార్టీలు మహిళలకు కులాల వారీగా రిజర్వేషన్లు డిమాండ్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. భారతదేశంలో పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ ఉంది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ఆ ప్రకారం అందించబడింది. 1992లో.. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఆమోదించబడింది. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలు, అణగారిన వర్గాలకు 33.3 శాతం రిజర్వేషన్లు తప్పనిసరి. చారిత్రాత్మక సవరణ ద్వారా 14.5 లక్షలకు పైగా మహిళలు నాయకత్వ స్థానాలను స్వీకరించి స్థానిక పాలనలో భాగమయ్యారు. నేడు.. 21 రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాయి. ఈ రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, తమిళనాడు, తెలంగాణ, త్రిపుర, ఉత్తరాఖండ్ మరియు పశ్చిమ బెంగాల్ ఉన్నాయి. 17వ లోక్‌సభలో ఇప్పటివరకు అత్యధికంగా 82 మంది మహిళా ఎంపీలు ఉన్నారు. ఇది మొత్తం లోక్‌సభ బలంలో దాదాపు 15.21 శాతం. 2022లో ప్రభుత్వ డేటా ప్రకారం రాజ్యసభలో మహిళల ప్రాతినిధ్యం దాదాపు 14 శాతం. 2014లో అంటే 16వ లోక్‌సభలో మొత్తం 11.87 శాతం అంటే 68మంది మహిళా ఎంపీలు ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల ప్రకారం 47.27 కోట్ల మంది పురుషులు, 43.78 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 2019 ఎన్నికలలో, పురుషుల భాగస్వామ్యం కంటే 67.18 శాతం మహిళా ఓటరు భాగస్వామ్యం ఎక్కువగా ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన సీన్ క్లియర్‌గా కనిపిస్తోంది. ఈ బిల్లుపై బీజేపీ, కాంగ్రెస్‌లు ఇప్పటికే అంగీకరించాయి. గతంలో ఈ బిల్లును తీసుకురావాలని బీజేడీ, బీఆర్ఎస్‌తో పాటు పలు పార్టీలు డిమాండ్ చేయగా.. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి కాంగ్రెస్ కూడా తీర్మానం చేసింది. 27 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు రోజులు వచ్చాయని తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందితే.. ఢిల్లీ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది మహిళలు ఢిల్లీకి వచ్చి ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వాస్తవానికి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసానికి వచ్చిన ఎంపీలు ఢిల్లీ (ఎన్‌సీఆర్) చుట్టుపక్కల వారే. ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి మహిళలను తీసుకొచ్చే బాధ్యత ఎంపీలకు అప్పగించినట్లు సమాచారం.

# ఆత్మహత్య

విజయ్ ఆంటోని అని బిచ్చగాడు సినిమాలో హీరోగా నటించి నిర్మించిన గొప్ప నటుడు మనకందరికీ తెలిసిందే. వాళ్ల కుమార్తె లారా (16 వయసు) చిన్న వయసులోనే ఒత్తిడి భరించలేక డిప్రెషన్కు గురి అయి ఆత్మహ××త్య చేసుకుంది అనే విషయం చాలామంది మనసులను కలచివేసింది..కర్నూలు, సెప్టెంబర్ 19 విభారె న్యూస్ :ఆత్మహ××త్య అనేది మహా పాపం.. అనేది మన సనాతన ధర్మంలో కూడా చెప్పబడింది.... అసలు ఇంత చిన్న పిల్లలు ఆత్మహ××త్య చేసుకోవాల్సిన పరిస్థితులు ఏముంటాయి... చేతినిండా డబ్బు, లగ్జరీకి కొదవలేదు కార్లు బంగ్లాలు నౌకర్లు చాకర్లు.. పెద్ద పెద్ద స్కూల్స్ లోఅడ్మిషన్స్.. ఫ్రెండ్స్ సరదాలు షికారులు... ఇన్ని ఉన్నా గాని ఎందుకు ఇలా అవుతుంది... డబ్బే అన్ని విషయాలకు పరిష్కారం. మనం దండిగా డబ్బులు సంపాదిస్తే మన పిల్లలు ఖుషి ఖుషి గా జాలి జాలిగా గడుపుతారు.. వాళ్ళకి ఎటువంటి కష్టము ఉండదు.. అని తల్లిదండ్రులు అనుకోవడమే ఇందుకు కారణం..పొద్దున లేసినప్పటినుంచి తల్లిదండ్రులు ఇరువురు తమ కెరియర్ మీదనే దృష్టి పెట్టడం, డబ్బు సంపాదన మీదనే దృష్టి పెట్టడం, క్షణం తీరిక లేకుండా గడపడం, పిల్లను గమనించకపోవడం, వాల్ల సంతోషము సరదాలు, వాళ్ల అవసరాలు మనం గుర్తించకపోవడం, అటెన్షన్ సికింగ్ డిసార్డర్ లాగా వాళ్ల పట్ల మనం కేర్ తీసుకోకపోవడం ఇందుకు ప్రధాన కారణం..ప్రతిరోజు వాళ్లతో ప్రేమతో మాట్లాడడము, మన సమయం వారికోసం కొంత కేటాయించడం, చాలా అవసరం.. అలా కాకోకుండా ఏదో ఒక రోజు మార్క్స్ గురించో లేక వాళ్ళ ప్రవర్తన గురించే మనము మందలించాలి అని అనుకుంటే అది రివర్స్ అవుతది... పాతతరం మాదిరి ఇప్పటి తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలను మందలించలేరు.. పిల్లలు పాంపర్డ్ బేబిలా మారి ఏ చిన్న అడ్వాన్స్ రియాక్షన్ కూడా తట్టుకోలేరు.. నచ్చని విషయం ఏదైనా చెప్పినా మందలించిన ఇక భూమి ఆకాశం ఏకం చేసి గొడవకు దిగుతారు... ఈ పరుగుల జీవితంలో మనకెందుకులే తలనొప్పి అని తల్లిదండ్రులు పిల్లలను వదిలేస్తారు..ఇంట్లో వదిలేయడం వల్ల వాళ్ళు సమాజంలో జరిగే విషయాల నుంచి తమ విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటారు... సమాజాన్ని వాళ్ళు ఒక అద్దంలో చూస్తారు... అంతా చాలా బాగా ఉన్నట్లు అనిపిస్తుంది.. మంచేదో చెడేదో తెలుసుకునే వయసు వాళ్లకు ఉండదు ... ఈజీగా అట్రాక్ట్ అయిపోతారు. ..అంతేకాకుండా స్నేహితుల ప్రభావం పీర్ ప్రెషర్ ఎక్కువగా ఉంటుంది.... డ్రగ్స్, స్మోకింగ్, ఆల్కహాల్,పబ్బు కల్చర్.. ఇవన్నీ కూడా సాధారణంగా జరిగేటివి అని డబ్బున్న వాళ్ళ పిల్లలు అనుకుంటారు... దాన్ని చూసి మాకు అదే కావాలి అని మధ్యతరగతి పిల్లలు కూడా అనుకుంటారు.. ఇది సమాజం నుంచే వాళ్ళు నేర్చుకుంటారు.... కానీ చాలామంది పిల్లలను పట్టించుకోవడం బాగానే ఉంటుంది.. అందుకనే ఎక్కువమంది బాగానే చదువుకొని పైకి వస్తుంటారు.. కానీ కొంతమంది ఇలా వ్యసనాలకు అలవాటు పడిపోయి కంట్రోల్ తప్పిపోయి ఎక్కువగా ప్యాంపర్డ్ చిల్డ్రన్ గా మారిపోయి అంక్సైటీ మరియు డిప్రెషన్ జబ్బులకు లోను అవుతుంటారు... డిప్రెషన్ అనేది చాలా కామన్ గా ప్రతి ఒక్కరికి రోజు వస్తూ ఉంటుంది దానిని అధిగమించడమే మనం నేర్చుకోవాలి...దీనికి పరిష్కారం సమాజం నుంచి పిల్లలు ఎక్కువగా నేర్చుకోకుండా, మన ఇంట్లో నుంచే మన సంప్రదాయం,మన కల్చర్, మన ఇంటి అలవాట్లు ప్రేమ సంతోషం అన్ని మనం పంచగలిగితే ఇటువంటి డిప్రెషన్కు గురి కావడం పిల్లలకు కలగకుండా ఉంటుంది... తల్లిదండ్రుల పరమావది పిల్లలను చక్కగా ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే కదా! అలాంటప్పుడు కేవలం మనం డబ్బులు సంపాదిస్తేనే వాళ్ళు బాగా బ్రతుకుతారు అనే కాన్సెప్ట్ మరిచిపోయి మనం చక్కగా చూసుకుంటేనే బాగా బతకడానికి బంగారు బాటలు వేస్తాము అని తెలుసుకోవాలి...

## ఎమ్మెల్సీ కవిత పోరాటం వల్లే మహిళా రిజర్వేషన్ బిల్లు సాధ్యమైంది : మంత్రి సత్యవతి రాథోడ్



హైదరాబాద్ : జనాభాలో సగమైన తమకు చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల సైతం అమలు చేయాలని పోరాడిన ఎమ్మెల్సీ కవిత ఉద్యమం వృథాకాలేదని, కవిత పోరాటానికి కేంద్ర ప్రభుత్వం తలొగ్గిందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదించడంపై మంత్రి సత్యవతి స్పందించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనుక ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ (ఃఖీూ) కృషి ఉందన్నారు. ఈ పోరాట ఫలితంగా లోక్ సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు దక్కనున్నాయి. మహిళా బిల్లుపై కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఆకాశంలో సగం, భూమిలో సగం, అధికారంలో సగం నినాదం అమలు కానుందని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కేంద్రానికి లేఖ రాసి సీఎం కేసీఆర్ పెద్ద పాత్ర పోషించారని చెప్పారు. మహిళా బిల్లుపై ఎమ్మెల్సీ కవిత నిర్విరామ పోరాటంతో గెలుపు సాధించాం. 33 శాతం రిజర్వేషన్ అమలుతో దేశ వ్యాప్తంగా మహిళలకు గొప్ప అవకాశం దక్కనుందని పేర్కొన్నారు. గతంలోనూ లోక్‌సభలో ఎంపీగా ఎమ్మెల్సీ కవిత అనేక సందర్భాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు మహిళా సాధికారతపై గళం విప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మార్చిలో ఎమ్మెల్సీ కవితతో కలిసి వేం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయడం, రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. కవిత ఒక్క పిలుపుతో దాదాపు 47 రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకువచ్చారు అని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. పోరాటలకు తలొగ్గే కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమెదం తెలిపిందన్నారు.

## కాంగ్రెస్ ముందు ఆ మూడు గ్యారంటీలు ఇవ్వాలి: డీకే అరుణ



హైదరాబాద్: ప్రపంచ దేశాల్లో భారత్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డీకే అరుణ అన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మత విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని ఆమె ఆరోపించారు. దేశంలో వైషమ్యాలు సృష్టించి అభివృద్ధికి ఆటంకాలు కల్పించడం తగునా? అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డీకే అరుణ మాట్లాడారు."దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విశ్వాసం కోల్పోయింది. మత విద్వేషాల పేరుతో భాజపాను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేయాలని చూస్తోంది. అధికారంలో ఉన్న కర్ణాటకలో రూ.4వేల పింఛన్ ఇస్తున్నారా? కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ పథకాలను అమలు చేస్తున్నారా? కర్ణాటకలో ఆర్టీసీ పరిస్థితి అధ్వానంగా తయారైంది. అక్కడ ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ముందు మూడు గ్యారంటీలు ఇవ్వాలి. గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీ మారరని, కుంభకోణాలు చేయబోమని, తెలంగాణ చరిత్రను తప్పుదారి పట్టించబోమని గ్యారంటీ ఇవ్వాలి. మహిళలను గౌరవించే అలవాటు కేసీఆర్‌కు లేదు. భారాస కమిటీల్లో ఎక్కడైనా మహిళలకు కీలక బాధ్యత ఉందా? పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో నా శ్రమ కూడా ఉంది. ఆ ప్రాజెక్టు కోసం కృషి చేసిన నన్ను గౌరవించకుండా ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. కాంగ్రెస్, భారాస, మజ్లిస్ తోడు దొంగలు.. భాజపాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు'' అని డీకే అరుణ అన్నారు.

## ఆళ్లగడ్డలో భూమా కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు

రక్తదానం చేసిన అభిమానులు






అళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 19 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డలోని బిజెపి తాలూకా ఇంచార్జ్ భూమా కిషోర్ రెడ్డి నివాసం వద్ద ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని దాదాపు 50 మంది ఆయన అభిమానులు రక్తదానం చేసి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, సింగం భరత్ రెడ్డి, హుస్సేన్ రెడ్డి, నాగిరెడ్డిపల్లె శంకర్ రెడ్డి, అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఇంటి స్థలాలకు ప్రజలతో తీసుకున్న భూమి సమాచారాన్ని ఇవ్వాలి

- అర్హులైన ఇల్లు లేని నిరుపేద ప్రజలకు జగనన్న ఇంటి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేపట్టాలి

కోసిగి, సెప్టెంబర్ 19 (విభారె న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం కోసిగి మండలం తహసిల్దార్ రుద్ర గౌడ్ ను జగనన్న ఇంటి పట్టాలు పూర్తి సమాచారం ఇవ్వాలని సిపిఐ ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎం.గోపాల్, సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాజేంద్ర, ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎస్.ఈరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కోసిగి మండలంలో నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని దళితుల సాగు చేస్తున్న భూములను ప్రభుత్వ అధికారులు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు జగనన్న ఇంటి స్థలాలు ఇవ్వాలని తీసుకున్న భూములు యొక్క సర్వే నెంబర్స్ మరియు ఎన్ని ఎకరాలు భూములు దళితులలో తీసుకున్నా భూమి యొక్క వివరాలు సెట్ కాఫీ రూపంలో అందివ్వాలని కోరారు అలాగే దళితుల దగ్గర భూములు తీసుకొని జగనన్న ఇంటి స్థలాలు ఎంతమంది కి ఇంటి పట్టాలు ఇచ్చారో తెలపాలని అన్నారు స్థలాలు ఇచ్చిన భూములలో ఎంతమందికి పట్టాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మాణం ఎంత మందికి పూర్తి చేశారో వాటి యొక్క వివరాలు కాపీ రూపంలో ఇవ్వాలని కోరారు అలాగే రెండో విడుత జగనన్న ఇంటి స్థలాలు ఎంతమంది ఆన్లైన్ లో ఎంటర్ చేశారో వారి వివరాలు ఇవ్వాలని కోరారు ఇళ్లులేని నిరుపేద ప్రజలకు న్యాయం జరగాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘాలు ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్, డిహెచ్పిఎస్ సమాచారం కోరడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఏఐటీయూసీ మండల నాయకులు లక్ష్మన్న, నరసన్న, దళిత సంఘ డిహెచ్పిఎస్ రాము,నాయకులు నాయకులు ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు

## గణపతి పూజలో ఎమ్మెల్యే



మంత్రాలయం , సెప్టెంబర్,19,( విభారే న్యూస్ )మండలంలోని రాంపురం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా కొలువుదీరిన బొజ్జగణపయ్యకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విఘ్నాలు తొలగి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గణనాధుడిని కోరుకున్నట్లు తెలిపారు.

## భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం వాయిదా

హైదరాబాద్: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు వైఎస్ భాస్కర్‌రెడ్డి మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సీబీఐ కోర్టు విచారణ చేపట్టింది. అనారోగ్య కారణాల రీత్యా 15 రోజుల మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరుతూ భాస్కర్‌రెడ్డి గతంలో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై చంచల్‌గూడ జైలు అధికారులు న్యాయస్థానానికి నివేదిక సమర్పించారు.

# గుంటూరు ఎంపీ మిస్సింగ్ ...?

గుంటూరు, సెప్టెంబర్ 19,నాయకుడు కనిపించడం లేదు. గుంటూరు రాజకీయ వర్గాల్లో తరచూ వినిపించే మాట ఇది. ఎందుకంటే.. 2014 నుంచి ఎంపీగా ఉన్న గల్లా జయదేవ్ గతంలో అమావాస్యకి పౌర్ణానికి కూడా కాదు.. మూడు నెలలకో, ఆరు నెలలకో ఒకసారి నియోజకవర్గానికి గెస్ట్‌లా వచ్చి పోయేవారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కొన్నేళ్ళ పాటు అసలు గుంటూరు ముఖం చూడ్డమే మానేశారు. ఆ తర్వాత ఎన్నికల సమయం వచ్చినప్పుడు మాత్రం నియోజకవర్గాన్ని అంటి పెట్టుకుని తిరిగారు. ఆ క్రమంలోనే 2019లో రెండోసారి గెలిచారాయన. అయితే.. తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. గడిచిన నాలుగున్నరేళ్ళలో జయదేవ్ గుంటూరు జిల్లాలో ఉన్న రోజుల సంఖ్యను వేళ్ళ మీద లెక్కపెట్టొచ్చు. హైదరాబాద్, ఢిల్లీ, విదేశాల్లో తిరగడం, వ్యాపార వ్యవహారాలు చూసుకోవడం తప్ప.. అసలు తాను గుంటూరు ఎంపీనన్న సంగతి మర్చిపోయారట.అటు ఎంపీ కనిపించడం లేదంటూ స్థానిక ప్రజాప్రతినిధులు మున్సిపల్ కార్పొరేషన్ మీటింగ్స్‌లో పదే పదే ప్రశ్నిస్తుండటంతో.. జవాబు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నారట టిడిపి నాయకులు. ఎన్నికలకు ముందు అందరు నాయకుల్లాగే.. గల్లా జయదేవ్ కూడా ఓ రేంజ్ లో హామీలు ఇచ్చేశారు. నియోజకవర్గంలో ఆర్ యు బీల నిర్మాణంతో పాటు అరండల్ పేట బ్రిడ్జిని ఇట్టే పూర్తి చేసేస్తానని, దత్తత తీసుకున్న గ్రామాల్లో విచ్చలవిడిగా అభివృద్ధి కార్యక్రమాలు చేసేస్తానని అరచేతిలో స్వర్గం చూపించారు. కానీ, వాస్తవ పరిస్థితుల్లో చూస్తే దత్తత గ్రామాలు కాదు కదా, అసలు ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గంలో ఎక్కడా అడుగుపెట్టడం లేదంటున్నారు స్థానికులు. మీ జిల్లా అల్లుడ్ని అని చెప్పి ఓట్లు వేయించుకున్న జయదేవ్, తన మామ సొంతూరు బుర్రిపాలెంలో అదే మామ, సూపర్ స్టార్ కృష్ణ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుంటే.. ఆ కార్యక్రమానికి సైతం డుమ్మా కొట్టారు. ఇక గుంటూరు కేంద్రంగా టీడీపీ నిర్వహిస్తున్న ఏ కార్యక్రమానికి హాజరవడం లేదు. అదే సమయంలో గల్లా.. ఏదో చాలా బిజీగా ఉన్నారు. ఇప్పుడు ఆయన రాకపోతే వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించే భజన బ్యాచ్ కూడా తయారైందట గుంటూరులో. మరి ఇచ్చిన హామీలు, ప్రజాప్రతినిధిగా నెరవేర్చాల్సిన బాధ్యతల సంగతేంటే మాత్రం సమాధానం ఉండటం లేదంటున్నారు.

సొంత వ్యాపారాలకు ఇబ్బందులు వచ్చాయని, ప్రభుత్వం కేసులు పెడుతుందని భయపడి రాజకీయా లు మానేస్తే, ఓట్లు వేసి గెలిపించిన మాకు ఏం సమాధానం చెబుతారని అడుగుతున్నారు నియోజకవర్గ ప్రజలు.ఏళ్ళ తరబడి నియోజకవర్గం ముఖం చూడకుండా గుంటూరును మర్చి పోతే ఎంపీ మిస్ అయ్యాడని కేసులు పెడతామని హెచ్చరించేదాకా వచ్చింది పరిస్థితి. నిన్న మొన్నటి దాకా జయదేవ్ వచ్చేవారం వస్తారనో, మరో నెలలో వస్తారనో సమాధానాలు చెప్పుకుంటూ కాలక్షేపం చేసిన అనుచరులకే ఇప్పుడు అసలు ఆయన రాజకీయాల్లో, ఉన్నారో లేదో అర్థం కావడం లేదట. సొంత పార్టీ కార్యక్రమాలకు సైతం ముఖం చాటేస్తున్న తమ నాయకుడి తీరుతో ముఖ్య అనుచరుల్లో సైతం ఆందోళన వ్యక్తం అవుతోందట. అసలాయన్ని ఫాలో అవ్వాలా లేక మరో నాయకుణ్ణి చూసుకోవాలా అన్న కన్ఫ్యూజన్ కూడా కొందరు నేతల్లో ఉందంటున్నారు. ఇంకొందరైతే ఓ అడుగు ముందుకేసి కొత్త నాయకుల్ని వెతికే పనిలో పడ్డారట. మరి ఓట్లేసి గెలిపించిన గుంటూరు లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు, ఆయన్ని నమ్ముకుని రాజకీయం చేసిన స్థానిక టీడీపీ నాయకులకు గల్లా జయదేవ్ ఏం సమాధానం చెబుతారో చూడాలి.

# లక్షితపై చిరుతలు దాడి చేయలేదు

తిరుమల, సెప్టెంబర్ 18, తిరుమల నడకదారిలో కొంత కాలం క్రితం చిరుత ఓ బాలికపై దాడి చేయడం... ఈ ఘటనలో చిన్నారి మృతి చెందడం అందరికీ తెలిసిందే. అయితే ఆ తర్వాత మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలని టీటీడీ అధికారులు బోనులను ఏర్పాటు చేసి మరీ ఐదు చిరుతలను బంధించారు. అయితే తాజాగా ఇందులోంచి రెండు చిరుతలను వదిలేశారు. చిరుత దాడిలో మృతి చెందిన బాలిక డీఎన్ఏ రిపోర్టును ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ సంస్థ ఇటీవలే విడుదల చేసినట్లు తిరుపతి డీఎఫ్‌వో సతీష్ తెలిపారు. ఈక్రమంలోనే బంధించిన ఐదు చిరుతల నమూనాలను పరీక్షకు పంపారట. ఆ పరీక్ష నివేదిక ప్రకారం రెండు చిరుతలు బాలికపై దాడి చేయలేదని తేలిందట. దీంతో ఆ రెండు చిరుతలను వదిలిపెట్టేసినట్లు డీఎఫ్ఓ సతీష్ వెల్లడించారు. అయితే ఒక చిరుతను గుండ్ల బ్రహ్మేశ్వర అభయారణ్యంలో విడిచి పెట్టగా.. మరొక దాన్ని విశాఖలోని జంతు ప్రదర్శనశాలకు తరలించినట్లు పేర్కొన్నారు. మరో మూడింటి నివేదికలు రావాల్సి ఉందని.. అవి వచ్చాకే వాటిని ఏం చేయాలో డిసైడ్ చేస్తామని స్పష్టం చేశారు. 24 జూన్ 2023 మొదటి చిరుతను టీటీడీ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది కలిసి బంధించారు. ఇకపైఅంతా ప్రశాంతమే అనుకున్నారంతాఆగస్టులో అసలు కథ మొదలైంది. చిరుతలో వైల్డ్ యాంగిల్‌ను ప్రపంచం చూసింది. చిన్నారి తినేసిన చిరుత వచ్చే మార్గాలను అన్వేషించారు అధికారులు. అది తిరిగే మార్గాల్లో ప్రత్యేక ట్రాప్‌లు ఏర్పాటు చేశారు కెమెరాలు ఫిట్ చేశారు. ఇలా అష్ట దిగ్బంధం చేసిన తర్వాత మరో చిరుత బోనులో పడింది. ఆగష్టు 14 రెండో చిరుత అధికారుల ట్రాప్‌కు చిక్కింది. అక్కడకు మూడు రోజుల తర్వాత మూడో చిరుతను ఆగష్టు 17న పట్టుకున్నారు. ఇక చిరుతలు లేవేమో అనుకున్నారు కానీ భక్తుల్లో ఎక్కడో చోట భయం కలిగింది. కొందరు సీనియర్ అధికారులు మాత్రం ఇంకా చిరుతలు ఉండనే ఉన్నాయంటూ చెప్పుకొచ్చారు. వారి అనుమానమే నిజమైంది. మరోసారి చిరుత జాడను పసిగట్టారు అధికారులు. దీంతో మరోసారి ట్రాప్ ఏర్పాటు చేశారు. అనుకున్నట్టుగానే ఎర కోసం వచ్చిన చిరుత ఆగష్టు 28న బోనులో చిక్కింది. అంతా ఊపిరి పీల్చుకున్న టైంలో వారం రోజుల తర్వాత ఇవాళ సెప్టెంబర్ 6వ మరో చిరుత చిక్కింది. ఇది ఇక్కడితో ఆగుతుందా ఇంకా ఉన్నాయా అన్న అనుమానం భక్తుల్లో పోవడం లేదు. తిరుమలకు కాలినడక వెళ్లే భక్తుల్లో అనేక సందేహాలు ఉన్నాయి.వారం పది రోజులకోసారి చిరుతలను బంధిస్తున్నారు. భక్తుల చేతికి కర్రలు ఇచ్చారు. ఇదేనా ఇంకా ఏమైనా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చిరుతను బంధించినప్పుడల్లా టీటీడీ ఈవో కానీ, ఛైర్మన్ కానీ మీడియాతో మాట్లాడుతూ భక్తుల రక్షణే తమ తొలి ప్రాధాన్యమనిచెబుతున్నారు.ఆపరేషన్ చిరుతకొనసాగుతుందని చెబుతున్నారు. ఇలా ఎన్ని రోజులు సాగుతుంది. ఇంకా ఎన్ని చిరుతలు ఉండొచ్చు అనే అంచనాలు మాత్రం అధికారుల వద్ద లేదనే విమర్శలు ఉన్నాయి.

# పత్తికొండలో టమాటా 50 పైసలు



మదనపల్లి, సెప్టెంబర్ 19, న్నదాత అంటే ప్రకృతికి కూడా లోకువే.. అతి వృష్టి, అనావృష్టిలతో ఒకొక్కసారి కంట కన్నీరు పెట్టిస్తుంది. అంతేకాదు పండిన పంట చేతికి వచ్చే వరకూ ఒక ఆందోళన.. చేతికి వచ్చిన పంటకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందో మరొక ఆందోళన రైతన్నలో కలుగుతూనే ఉంటాయి. అయితే ఒక్కసారి పంటకు దిగుబడి తగ్గి డిమాండ్ పెరగడంతో హఠాత్తుగా ధరలు చుక్కలను తాకుతాయి. రైతు తన పంటకు తగిన ధర దక్కడంతో ఆనందం వెల్లువిరుస్తుంది. ఈ ఆనందం కొంతకాలం కూడా ఉండకుండానే ఆ పంట ధర నేల చూస్తూ కన్నీరు పెట్టిస్తుంది. ఇందుకు ఉదాహరణగా నిలుస్తుంది తాజాగా టమాటా పంట. గత కొన్ని రోజుల క్రితం వరకూ కిలో టమాటా ధర రూ.200 లు పలికింది. కొంతమంది రైతులు తమ పంటకు లాభాలు దక్కాయంటూ ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఆ ఆనందం నీటి మీద రాతలా మారిపోయింది. ప్రస్తుతం టమాటాకు తగిన ధర లేక రోడ్డు పాలు చేస్తున్నారు. ప్రస్తుతం కిలో టమాటా ధర రూపాయి కూడా లేదు. దీంతో తమకు కనీసం ట్రాన్స్ పోర్టు చార్జీలు కూడా రాని పరిస్థితి ఏర్పడింది అంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కన్నీరు పెడుతున్నారు.ఒక్క రూపాయికి కనీసం టీ కూడా రావడం లేదు. ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసి కష్టపడి పండించిన పంటకు మార్కెట్ లో కనీ ధర లేకపోడంతో అన్నదాత కన్నీరు పెడుతున్నాడు. ఎంతో ప్రేమతో పంటలను సంరక్షిస్తూ.. పంటలను పండించే పంటకు మార్కెట్ లో కిలో అర్ధ రూపాయి కూడా దక్కడం లేదు. ప్రస్తుతం ఏపీలో టమాటా పంట దిగుబడి అధికంగా ఉంది. అందుకు తగిన ఎగుమతి లేక పోవడంతో టమాటా రైతులు నష్టపోతున్నారు. గత కొంతకాలంగా టమాటా క్రమంగా దిగుతూ వచ్చి.. నేడు భారీగా పతనమైందిముఖ్యంగా కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్‌లో రెండు క్రితం వరకూ కిలో టమాటా రూ.4 వరకూ ఉండేది. అయితే ఇప్పుడు భారీగా పతనమై టమాటా కిలో 50 పైసలకు చేరుకుంది. ఇప్పుడు టమాటా పంట మంచి దిగుబడి వచ్చే సమయం అని .. ఇలా అమాంతం టమాటా ధర పడిపోయిందంటూ రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కనీసం పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదంటూ ఆవేదన వక్తం చేస్తున్నారు.పత్తికొండ ప్రాంతంలో టమాటా పంటను పండించే రైతులు ఏటా కనీసం అర ఎకరా నుంచి ఐదెకరాల వరకు సాగు చేస్తారు. ఈ నెలలో టమాటా దిగుబడి అధికంగా ఉండంతో ధరలపై తీవ్ర ప్రభావం పడింది. నాణ్యత ఉన్న టమాటాను కొంగలు చేయడానికి కూడా వ్యాపారస్తులు ఆసక్తిని చూపించడం లేదని.. దొరికిందే అవకాశంగా తీసుకుని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.టమాటా పంట కోత కూలీ, రవాణా ఖర్చులు కూడా రావడం లేదంటూ వాపోతున్నారు. ఇదే ధర ఇవే పరిస్థితులు కొనసాగితే.. తాము పంట కోసం పెట్టిన పెట్టుబడికి తగిన ధర రాకపోతే.. అప్పులు తప్ప ఏమీ మిగలవని, ప్రభుత్వం తమని ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వాస్తవానికి టమాటా ధరల్లో హెచ్చుతగ్గులు ప్రతిఏడాది వస్తూనే ఉంటాయి. అయితే ఎక్కువగా రైతులు నష్టపోతూనే ఉంటారు. దీనికి సరైన పరిష్కారం.. ధరల స్థిరీకరణకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలనీ.. ఇలా చేయడం వలన అటు రైతుకు, ఇటు వినియోగదారులకు మేలు జరుగుతుందని మార్కెట్ రంగ నిపుణులు చెబుతున్నారు.

# చాణుక్య చంద్ర...

రాజమండ్రి, సెప్టెంబర్ 19, రాజకీయాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేసి నిర్ణయాలు తీసుకోవడం సరైన పొలిటీషియన్ చేస్తారు. తనకు అనుకూలమైన ఏ పరిస్థితిని ఏ రాజకీయనేత వదిలి పెట్టరు. అందునా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం రాజకీయాల్లో కాకలు తీరిపోయారు. వచ్చే ఎన్నికలు ఆయనకు ముఖ్యం. రానున్న ఎన్నికల్లో గెలవలేకపోతే పార్టీ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతుంది. అందుకే చంద్రబాబు అందివచ్చిన ఏ ఒక్క అంశాన్ని ఆయన వదలరు. రాజకీయంగా చంద్రబాబును ఎదుర్కొనడం అంత ఆషామాషీ కాదు. వ్యూహాల పరంగా ఆయన ఎత్తులు చిత్తులు అవతలవారికి అర్థమయ్యే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోతుందన్నది ఆయన ప్రత్యర్థులు సయితం అంగీకరించే విషయం. చంద్రబాబు తాను అరెస్ట్ అవుతానని ముందే తెలుసు. అనంతపురం జిల్లా పర్యటనలోనే ఆయన మూడు రోజుల ముందే చెప్పారు. తనను ఏ క్షణమైనా అరెస్ట్ చేయవచ్చుని చెప్పడం వ్యవస్థలో ఆయనకున్న వేగు వ్యవస్థ కారణమని చెప్పక తప్పదు. అయినా చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు. ఆయన తాను అరెస్ట్ కావాలనుకుని, అవసరమైనంత సానుభూతిని పొందాలన్న ఏకైక నిర్ణయంతోనే పోలీసుల రాక కోసం వేచి చూశారని అనుకోవడంలో ఏమాత్రం తప్పులేదు. జనంలోకి తన అరెస్ట్ బలంగా వెళితే అనేక రకమైన ప్రయోజనాలు రాజకీయంగా తనకు లభిస్తాయని చంద్రబాబు ఆశించారు. అదే సమయంలో తాను ఇన్ని రోజుల పాటు జైలులో ఉండాల్సి వస్తుందని కూడా ఊహించి ఉండరు. కేవలం అరెస్ట్ అయి బెయిల్‌పై బయటకు వస్తారనే ఆయన అంచనా వేసినట్లు కనపడుతుంది. తన అరెస్ట్ తో సానుభూతి వస్తుందని ఆయన విశ్వసించారు. 48 గంటల పాటు చంద్రబాబు ఫొటో తప్ప టీవీల్లో మరేదీ కనపడలేదు. అంత వరకూ సక్సెస్ అయినట్లే. అంత మైలేజ్ వేల కోట్లు ఖర్చు చేసినా రాదన్నది ఆయనకు తెలియంది కాదు. తద్వారా జగన్ ను వచ్చే ఎన్నికల్లో ఎదుర్కొనడం సులువవుతుంది. క్యాడర్ లోనూ, నేతల్లోనూ ధైర్యం కలుగుతుంది. ఒకరకమైన తెగింపు వస్తుంది. ఆ తెగింపు రావాలంటే తాను అరెస్ట్ కావాలని చంద్రబాబు ఆలోచించి ఉండవచ్చు. ఇప్పటికే అనేక మంది నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు బయటకు వచ్చి చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా రోడ్డెక్కారు. ఆ ఒక్కటి చాలు.. వచ్చే ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో సమర్థంగా ఎదుర్కొనేంత ధైర్యం తన అరెస్ట్ ఇస్తుందన్న చంద్రబాబు ఆలోచన సక్సెస్ అయినట్లే చెప్పుకోవాల్సి ఉంటుంది. కానీ క్యాడర్ లో మాత్రమే కాదు జనంలో కూడా తన అరెస్ట్‌తో ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలని ఆశించారు. పవన్ కల్యాణ్ ను కొన్ని సీట్లకే పరిమితం చేయవచ్చు. ఇప్పటికే వారాహి యాత్రతో గతం కంటే కొంత ఇమేజ్ ను బిల్డప్ చేసుకుంటూ వెళుతున్న పవన్ కల్యాణ్ ను ఎక్కువ స్థానాలు ఆశించకుండా నిలువరించవచ్చు. ఆయన అడిగినన్ని సీట్లు కాకుండా తాను ఇచ్చినన్ని సీట్లు తీసుకునేలా ఈ అరెస్ట్ ఉపయోగపడే అవకాశాలు లేకపోలేదు. జనసేనాని కూడా ఇక ఏమీ చేయలేకపోవచ్చు. పవన్ ఇమేజ్ ను తన అరెస్ట్ తో తొలగించాలని కాకపోయినా తగ్గించాలన్న ఆయన అరెస్ట్ నిర్ణయం రాజకీయంగా ప్లస్ అయినట్లే. ఎలా చూసినా తన అరెస్ట్ పొలిటికల్ గా లాభిస్తుందన్న నమ్మకంతోనే ఆయన అరెస్ట్ కు సిద్ధమయ్యారు. ఇక ఆరు రోజుల నుంచి జైలులోనే ఉండటంతో మరింత సింపతీ పెరుగుతుందని భావిస్తున్నారు. మరి ఎన్నికల సమయంలో ఈ లాజిక్కులు, సెంటిమెంట్ లు ఏ మేరకు ఫలిస్తాయన్నది చూడాల్సి ఉంది. తూనికలు, కొలతల ప్రకారం చూసేది వ్యాపారమే కాని రాజకీయం కాదని అందరికీ తెలిసినా.. ఒక్కోసారి అవి అనుకూలంగా పనిచేస్తాయి. మరి చంద్రబాబు నిర్ణయం ఏ మేరకు ఎవరికి ఉపయోగపడుతుందన్నది చూడాల్సి ఉంది

# రెచ్చిపోతున్న వీధికుక్కలు



కర్నూలు, సెప్టెబర్ 19, కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ పరిధిలో ఇటీవల వీధి కుక్కలు మరియు పిచ్చి కుక్కలు దాడులు ఎక్కువ అయ్యాయి.. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ వారు పలు అనారోగ్యం కు గురైన ట్లు తెలుస్తోంది.. ప్రస్తుతం తాజాగా ఆలూరు మండలం హత్తిబేలగల్ గ్రామంలో ఇంటి ముందు ఆడుకొంటున్న హుస్సేన్ అనే ఆరు ఏళ్ల బాలుడు ని రెండు కుక్కలు స్వైర విహారం చేసి తీవ్రంగా గాయపరచాయి. గాయపడ్డ బాలుడు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆలూరు నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 6నెలల నుంచి ఇప్పటి వరకు 48 మంది కుక్క కాటుకు గురి అయ్యారు. వారందరు వివిధ చికిత్స పొంది ఎప్పుడు తాము అనారోగ్యం బారిన పడుతామోనని ఆందోళన చెందుతున్నారు?గ్రామాల్లో వివిధ రకాల వల్ల కుక్క కాటుకుగురైన వారికి స్థానిక ఆసుపత్రుల్లో వివిధ రకాల మందుల కొరత తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆలూరు నియోజకవర్గ పరిధిలో ఆలూరు, అలాగే హోలగుంద, ఆస్పరి, హాలహర్వి, చిప్పగిరి దేవనకొండ మండల కేంద్రల్లో కుక్క కాటుకు గురైన భాదితులకు యాంటీ రాబిస్ వ్యాక్షన్ అందుబాటులో ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (ంఖీఎ) అరకొరగా ఉన్నట్లు తెలుస్తోంది.. గ్రామీణ ప్రాంతాల్లో కుక్క కాటుకు గురైన వారు వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందే పరిస్థితి నెలకొంది..గ్రామీణ ప్రాంతాల్లో వీధి కుక్కలు కాటు వేసిన కొందరు తమను పిచ్చి కుక్కలు కాటు వేసి నట్లు ఆందోళన చెందుతున్నారు.. వారు వివిధ రకాల మందులు వాడటం వల్ల లేని పోని ఇబ్బందులు పడుతున్నారు.కుక్క కాటు కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందే వారిలో కొందరు తమను పిచ్చి కుక్కలు కాటు వేసాయని వైద్యులకు చెబుతున్నారు.. వైద్యులు వారిని స్థానిక ఆసుపత్రుల్లో ఏ మందులు ఇవ్వాలో తెలియక సరైన చికిత్స లు ఇవ్వలేని దుస్థితి నెలకొంది. అయితే పిచ్చి కుక్క కాటు కు తాము గురైనట్లు ఆందోళన చెందే వారు తమను కాటు వేసిన కుక్క ను ఎన్ని ఇబ్బందులైన ఆ కుక్క ను బంధించాలి. స్థానిక పశు వైద్యాధికారి దగ్గరకు తీసుకొని వెళ్ళాలి. కాటు వేసి న కుక్క మంచిదా.. లేదా.. పుచ్చిదా.. అనే విషయాన్ని స్వయంగా తెలుసుకో ని మందులు వాడాలి.. లేదంటే.. లేని పోని మందులు వాడటం వల్ల కొన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది..తమను పిచ్చి కుక్కకాటు వేసినట్లు కొందరు డాక్టర్ లతో చెబుతున్నారు.. ఆందోళన చెందుతున్నారు..అలాంటి వారి కి కనీసం. నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న ఆసుపత్రిలో కూడా ఎఉ ( ఇమినోగ్లోబిలేషన్ ) వ్యాక్షిన్ అందుబాటులో ఉండడం లేదు.. పిచ్చి కుక్క కాటు కు గురైన వారు కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందే పరిస్థితి నెలకొంది.

# బీజేపీతో పొత్తులు ఎత్తులు

విజయవాడ, సెప్టెంబర్ 19, జనసేన అధిపతి ఢిల్లీ బయలుదేరి వెళ్లి బీజేపీ నేతలను కలుస్తామన్నారు. వారితో తన రాజమండ్రి డిక్లరేషన్ గురించి చెబుతామన్నారు. అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు నడ్డాను కలసి వివరించి బీజేపీని కూడా తమతో కలుపుకుని పోయే ప్రయత్నం చేస్తామని చెప్పారు. కానీ ఢిల్లీ ఎప్పుడు అన్నదే చెప్పలేదు. వారిద్దరి అపాయింట్‌మెంట్ కోసం పవన్ కల్యాణ్ వెయిట్ చేయాల్సి ఉంటుంది. అసలు బీజేపీతో మిత్రపక్షంగా ఉండి దానితో ఎటువంటి సంప్రదింపులు జరపకుండా పొత్తును అధికారికంగా ప్రకటించిన తర్వాత వెళ్లి చెప్పడంలోనే పవన్ వ్యూహముందని అంటున్నారు.ఇన్నాళ్లూ బీజేపీ తనకు రూట్ మ్యాప్ ఇవ్వలేదని పవన్ ఆరోపించారు. ఇప్పుడు కమలం పార్టీకే జనసేనాని రూట్ మ్యాప్ ఇచ్చినట్లయింది. తాను ఈ మార్గంలో వెళుతున్నానని అవసరమైతే కలసి రా?వాలని కోరనున్నారు. అందుకు భారతీయ జనతా పార్టీ పెద్దలు అంగీకరిస్తారా? లేదా? అన్నది పక్కన పెడితే రోడ్ మ్యాప్ మాత్రం పవన్ నిర్ణయించారన్నది వాస్తవం. ఏపీలో బీజేపీకి బలం లేదు. అయినా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆ ఒక్క కారణంతోనే రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు కమలం పార్టీకి ఆ మాత్రం గౌరవమైనా ఇస్తున్నాయి.అయితే ఇప్పుడు పవన్ బీజేపీకి పెద్ద పరీక్ష పెట్టారు. తాను టీడీపీతో పొత్తును ప్రకటించిన తర్వాత ఇక వెనుదిరిగి పోయే అవకాశం ఉండదు. ఆ ఛాన్స్ బీజేపీకి ఇవ్వలేదు. గోల్ తాను చేయాలని నిర్ణయించుకున్న పవన్ బీజేపీని దరిదాపుల్లోకి రాకుండా చేయగలిగారు. ఇప్పుడు బీజేపీ ముందున్న మార్గం పొత్తుకు అంగీకరించి ఎంపీ స్థానాలను గెలుచుకునే లక్ష్యంగా పనిచేయడం ఒకటి. రెండోది చంద్రబాబుతో పొత్తు ఇష్టం లేకపోతే ఒంటరిగా పోటీ చేసి తిరిగి నోటాతో పోటీ పడటం. ఈ రెండింటిలో తేల్చుకోవాల్సింది బీజేపీ పెద్దలే కావడం విశేషం.పవన్ కల్యాణ్ కూడా గౌరవంగా ఢిల్లీకి వెళ్లి పెద్దల అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తారు. వాళ్లు ఇస్తే విషయం చెబుతారు. లేదంటే తనను పార్టీ పెద్దలు కలవడానికి ఇష్టపడటం లేదని వెనక్కు తిరిగి వస్తారు. ఏం జరిగినా అది బీజేపీకే నష్టం. అందుకే పవన్ ముందుగానే పొత్తు ప్రకటించి అనంతరం హస్తినకు వెళ్లి చెప్పాలనుకున్నారు. ఆయన వ్యూహం అదే. బీజేపీ కలసి వచ్చినా, రాకపోయినా ఒరిగేదేమీ ఉండదు. కాకుంటే ఎలక్షనీరింగ్‌లో కొంత ఇబ్బందులు ఎదురవ్వడం తప్ప విజయం తమదేనన్న ధీమాలో జనసేన, టీడపీలు ఉన్నాయన్నడంలో ఎంతమాత్రం సందేహం లేదు.

# బీజేపీ లేకపోతే... జత కడతాం

విజయవాడ, సెప్టెంబర్19, పవన్ కళ్యాణ్ రాజమండ్రిలో చేసిన పొత్తు ప్రకటనతో కమ్యూనిస్టుల్లో ఆశలు చిగురిస్తున్నాయట. రాష్ట్రంలో జవసత్వాల కోసం పాకులాడుతున్న, ఒంటరితనమే శరణ్యం అనుకున్న ఆ రెండు పార్టీలకు ఇప్పుడు పవన్ ప్రకటన వీనుల విందుగా ఉందట. బీజేపీలేని కూటమిలో చేరాలన్నది లెఫ్ట్ పార్టీల సిద్ధాంతం. మరి బీజేపీతోనే ఉన్నామన్న జనసేన పొత్తు ప్రకటన చేస్తే వాళ్లకెందుకు ఆనందం అన్న డౌట్ రావడం సహజం. రాజమండ్రిలో డైరెక్ట్‌గా టీడీపీ-జనసేన పొత్తు గురించి ప్రకటించిన పవన్? బీజేపీ కూడా తమతో కలిసి వస్తుందని అనుకుంటున్నామని, కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామని చెప్పారు. అంటే? ఆ పార్టీ విషయంలో ఇంకా ఏ క్లారిటీ లేదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కాషాయ పార్టీ టీడీపీ ఉ

## కమ్యూనిస్టుల ఆశల పల్లకీ

న్న కూటమిలోకి రాకపోవచ్చున్నది ఎర్రన్నల అంచనా అట. అందుకే.. ఇదే ఛాన్స్ అన్నట్టు మన వంతు ప్రయత్నం మనం చేద్దాం.టీడీపీ-జనసేన కూటమికి దగ్గరవుదామని అనుకుంటున్నట్టు తెలిసింది. ఈ దిశగా సీపీఐ ఇప్పటికే.. టీడీపీకి సంకేతాలు పంపినట్టు తెలిసింది. సీపీఎం కాస్త వేచిచూసే ధోరణిలో ఉందట. గతంలో కలిసి పనిచేసిన అనుభవం, భావసారూప్యత లాంటి అంశాలన్నీ ప్లస్ అవుతాయని లెక్కలు వేసుకుంటున్నారట లెఫ్ట్ నేతలు. అంతా కలిసి ఇప్పటి నుంచే.. గట్టిగా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు చేస్తే? ఎన్నికల నాటికి తిరుగుండదన్నది కమ్యూనిస్ట్‌ల ఆలోచనగా చెబుతున్నారు. ఆలోచనలు, ఆశలు బాగానే ఉన్నా? ఇప్పుడు బంధమంతా బీజేపీ ఏం చేస్తుందన్న అంశం మీదే ఆధారపడి ఉంది. జరిగిందేదో జరిగిపోయింది. 2014లో లాగే ముగ్గురం కలిసి పనిచేద్దామని బీజేపీ నాయకత్వం ముందుకు వస్తే మాత్రం కమ్యూనిస్ట్ నేతల గొంతులో పచ్చి వెలక్కాయ పడుతుంది. అప్పుడిక ఒంటరి పోరాటం తప్ప మరో గత్యంతరం కనిపించదు. ఒకవేళ కాంగ్రెస్‌తో జట్టు కట్టినా? ఆంధ్రప్రదేశ్ వరకు రెండు పార్టీల పరిస్థితి జోగి జోగి రాసుకున్నట్టే ఉంటుంది. పవన్ ఇప్పటికే పొత్తు బాల్‌ని బీజేపీ కోర్ట్‌లోకి నెట్టేసి ఉన్నందున వాళ్ల రియాక్షన్ ఎలా ఉంటుందోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారట లెఫ్ట్ నేతలు.

# నెట్ బాల్ క్రీడాకారులు పతకాలు సాధించాలి

**- నెట్ బాల్ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరబాబు**



కర్నూలు , సెప్టెంబర్19 విభారె న్యూస్ :జాతీయ స్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ లో కర్నూలు జిల్లా క్రీడాకారిణులు విజయం సాధించాలని జిల్లా నెట్ బాల్ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరబాబు కోరారు. హర్యానా లోని సోనేపట్ లో ఈనెల 21 నుంచి 24 వరకు జరుగనున్న 9 వ జాతీయ స్థాయి మహిళల సీనియర్ నెట్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొనడానికి కర్నూలు జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారిణులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారిణులు పతకాలతో తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. నెట్ బాల్ సంఘం ఉపాధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది ఆనందరావు మాట్లాడుతూ నెట్ బాల్ క్రీడాకారులకు అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. సంఘం ఫౌండర్ నాగరత్నమయ్య మాట్లాడుతూ జిల్లాలో నెట్ బాల్ క్రీడ వ్యాప్తికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి ఎంపికైన సుమాంజలి ( కృష్ణగిరి), స్వాతి ( ఆదోని), కీర్తి ( మిడుతూరు), మౌనిక ( పంచలింగాల) లను క్రీడాసంఘాల ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వంశీ, బాలాజీ, గీతాంజలి, సుమలత, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పీలు చేసుకున్న ఎస్సై అభ్యర్థులకు 21 వ తేదీన దేహ దారుఢ్యపరీక్షలు.




కర్నూలు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 విభారె న్యూస్.అభ్యర్థులు(పురుషులు, మహిళా అభ్యర్థులు కూడా)2023 సెప్టెంబర్ 21 వ (గురువారం)తేదిన దేహదారుడ్య పరీక్షలకు హాజరు కావాలి.కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ ఐపియస్. పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఏ పి ఎస్ పి 2 వ బెటాలియన్ లో 2023 ఆగష్టు 25 వ తేది నుండి దేహదారుడ్య పరీక్షలు జరుగుతున్నాయి.ఎవరైనా సమస్యల పై అప్పీల్ చేసుకుని,రిక్విజేసేన్ లెటర్ రాసి ఇచ్చిన పురుష అభ్యర్దులు మహిళా అభ్యర్దులు కూడా సెప్టెంబర్ 21 వ (గురువారం) తేదిన అప్పీలుకు హాజరు కాగలరని కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ ఐపియస్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఆగష్టు 25 వ తేది నుండి ఇప్పటి వరకు దేహదారుడ్య పరీక్షలకు హాజరు కాని ఎస్సై అభ్యర్దులు సెప్టెంబర్ 20 వ తేదిన హాజరు కావచ్చు. సెప్టెంబర్ 4 వ తేది న వర్షం కారణంగా రాని పురుష అభ్యర్దలు, అప్పీలు చేసుకున్న పురుషులు, మహిళ అభ్యర్దులు కూడా సెప్టెంబర్ 21 వ తేదిన హాజరు కాగలరు.సెప్టెంబర్ 5 వ తేది వర్షం కారణంగా రాని ఎస్సై అభ్యర్దులు సెప్టెంబర్ 22 తేది (ఇదే చివరి రోజు ) న హాజరు కాగలరని కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ ఐపియస్ తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ

కర్నూలు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 విభారె న్యూస్.కర్నూలు జిల్లా,కృష్ణగిరి మండలం,(లక్కసాగరం) ఆలంకొండ వద్ద పంప్ హౌస్ నుండి 77 చెరువులకు నీరు అందించే పథకాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా కు విచ్చేశారు.ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రిని కర్నూల్ రేంజ్ డీఐజీ యస్. సెంథిల్ కుమార్ ఐపియస్, కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.



# కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాల సమస్యను పరిష్కరించండి, సిఐటియు నగర కమిటీ డిమాండ్ చేసింది.



కర్నూలు, సెప్టెంబర్ 19 విభారె న్యూస్ : కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ క్లబ్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు, అగ్రిమెంట్ ప్రకారం 18,500 జీతం, పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని, వీక్లీ ఆఫ్ లు, గుర్తింపు కార్డులు, పని భద్రత ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 6వ. రోజు ఉద్యమంగా కర్నూలు డిప్యూటీ లేబర్ కమిషనర్ (కార్మిక శాఖ) కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, మారెళ్ల రామాంజనేయులు (విజయ్),న్యూ సిటీ అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు,సాయిబాబా, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కన్వీనర్ సుధాకరప్ప, సిఐటియు నగర ఉపాధ్యక్షులు రామకృష్ణ, మహమ్మద్ రఫీలు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కర్నూలు నగరాన్నిచెత్త లేని నగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో స్వచ్ఛంద్రాప్రదేశ్ క్లాప్ ఆటోలను నడిపే డ్రైవరన్నలు పనిచేస్తున్న 4నెలల నుండి 9 నెలల జీతాలు ఇవ్వకుండా పెండింగ్ లో ఉంచడం వలన కార్మికుల కుటుంబాలు పస్తులున్న పనిచేస్తున్నారని తెలిపారు, అగ్రిమెంట్ ప్రకారం ?-18,500/- జీతం ఇవ్వకుండా, తక్కువ జీతాలు ఇస్తూ వారి జీతంలో నుండి ఈఎస్ఐ, పిఎఫ్ కటింగ్ చేస్తున్న ఈఎస్ఐ కార్డు గాని, పిఎఫ్ అకౌంట్లు ఇవ్వకుండా కార్మికులను మోసం చేస్తున్నారని తెలిపారు, కార్మికుల కడుపు కాలి కుటుంబాలను పోషించుకోన లేక అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి బ్రతకవలసి వస్తుందని వారు బాధ వ్యక్తం చేశారు, అగ్రిమెంట్ ప్రకారము వారాంతపు సెలవులు అమలు చేయాలని ఉన్న అమలు చేయకుండా సెలవు అడిగిన వారిని డబ్బులు ఇచ్చి బదులు డ్రైవర్ని ఏర్పాటుచేస్తేనే సెలవు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు, చైతన్యంతో కార్మికులు జీతాలు వారి హక్కులు అడగిన కార్మికులను ఏజెన్సీ వారు, మున్సిపల్ అధికారులు వేధిస్తూ పని నుండి అక్రమంగా తొలగిస్తున్నారని అన్నారు, వేధింపుల కారణంగానే ఇద్దరు కార్మికులు చనిపోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వారిని మున్సిపల్ అధికారులు గాని ఏజెన్సీ వారు గాని ఆదుకోన లేదని బాధ వ్యక్తం చేశారు, అక్రమంగా అకారణంగా తొలగించిన రఘును, సాయిచరణ్ లకు డ్యూటీ ఇవ్వకుండా వేధిస్తున్నారని గుర్తు



చేశారు,కార్మికులకు పెండింగ్ జీతాలు ఇప్పించి, అగ్రిమెంట్ ప్రకారం జీతం ఈఎస్ఐ,పిఎఫ్, వీక్లీ ఆఫ్ లు, అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోనికి తీసుకొని, పని భద్రత కల్పించాలని అలాగే మున్సిపల్ అధికారులు, రెడ్డి ఏజెన్సీ సూపర్వైజర్ల వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు, ఈ సమస్యలు త్వరగా పరిష్కారం కాకపోతే క్లాప్ ఆటోలు బంద్ చేసి సమ్మె చేయవలసి వస్తుందని వారు గుర్తు చేశారు,డీసీఎల్ ధర్నా కార్యక్రమం దగ్గరకు వచ్చి అర్జీ తీసుకోని క్లాప్ డ్రైవర్ల సమస్యలపై జాయింట్ మీటింగ్ వేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మూస క్లాప్ డ్రైవర్లు అందరూ ఆటోలు నిలిపి పాల్గొనడం జరిగింది.

# మొదలైన రేమట గ్రామ రోడ్డు నిర్మాణ పనులు.

**అధికారులకు,ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు:రవికుమార్,రాష్ట్ర అధ్యక్షులు,ఆర్వీపీఎస్.**



కర్నూలు,సెప్టెంబర్ 19 విభారె న్యూస్ :కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి ఎట్టకేలకు రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యాయి రోడ్డు నిర్మాణం కోసం మూడు సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేసిన రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రహదారి మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయి అంబులెన్సులు సైతం గ్రామంలోనికి రాని పరిస్థితి ఉండేదని,రేమట గ్రామానికి రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడటమే గాక అనారోగ్యాలకు గురైన సందర్భాలు ప్రమాదాలు జరిగి గాయాలపాలైె సందర్భాలు ఉన్నాయని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని దశలవారీగా ఉద్యమాలను చేసిందని అందులో భాగంగానే ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్,జిల్లా కలెక్టర్ సృజన,ఆర్ అండ్ బి అధికారులు నాగరాజు,సురేష్ బాబు లను అనేకసార్లు కలిసి విన్నవించామని అన్నారు స్పందించిన అధికారులు,ప్రజాప్రతినిధులు రేమట గ్రామానికి నేడు రోడ్డు నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని అధికారులకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు,రోడ్డు నిర్మాణం కోసం పనిచేసిన గ్రామ పెద్దలకు,గ్రామ ప్రజలకు,పార్టీలకు,ప్రజా సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అశోక్,కిరణ్,వసంత్ కుమార్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.రాయలసీమ విద్యార్థి పోరాట సమితిఆర్ వి పి ఎస్.

## చంద్రబాబు నాయుడు గారు ఆరోగ్యం బాగుండాలనీ, త్వరగా బయటకు రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులు...





విభారే న్యూస్ డోన్ ప్రతినిధి (సెప్టెంబర్ 19) :- మంగళవారం కాల్వబుగ్గ గ్రామంలో "బుగ్గ రామేశ్వరస్వామి దేవస్థానం" నందు ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులు నారా చంద్రబాబు నాయుడు గారిని అక్రమ అరెస్ట్ చేయడంపై బాబు గారు ఆరోగ్యం బాగుండాలని, త్వరగా బయటకు రావాలని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు ఈ పూజ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం నుండి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్ గారు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ గారు, డోన్ నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ మురళీ కృష్ణ గౌడ్ గారు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ గారు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య గారు, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు గారు, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం లో నిరసన తెలిపే హక్కును వైసీపీ హరిస్తుంది..బిజెపి



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి (సెప్టెంబర్ 19) :-ప్రతిపక్ష నేతగా ప్రజా సంకల్ప యాత్ర 14వ రోజు డోన్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచెయ్యాలని జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు శాంతియుతం గా నిరసన వ్యక్తం చేస్తువుంటే... ఈ వైసీపీ ప్రభుత్వం అక్రమ అరెస్టు చేయడం అన్యాయం అని ప్రజా స్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని చేతనైతే డోన్ ప్రజలకు ఇచ్చిన మైనింగ్ కళాశాల, టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ, యువత పక్కదారి పడకుండా పరిశ్రమలు ఏర్పాటు చెయ్యాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డే మహారాజ్ అన్నారు...డోన్ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిలో 80% నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవే అని వరన్నారు ఈ కార్యక్రమం లో ప్యాపీలి, డోన్ మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు,శివ శంకర్,యు మోర్చా ప్రధాన కార్యదర్శి దేవేంద్ర, సాయినాథ్, సీనియర్ నాయకులు ఖీఐ రెడ్డి, మద్దిలేటి, అరబోలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నిరసనకు మద్దతు తెలిపిన జనసేన



మంత్రాలయం, సెప్టెంబర్,19,( విభారే న్యూస్ ):మంత్రాలయంలో టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ రిమాండ్ ను నిరసిస్తూ ఇంచార్జీ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు మంగళవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మన్న జనసైనికులతో వెళ్లి నిరసన దీక్ష వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డిని కలిసి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు తదితరులు ఉన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గా ఎస్. శరత్ కుమార్ ఎన్నిక

కర్నూలు, సెప్టెంబర్ 19 విభారె న్యూస్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి సభ్యులు గా కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్.శరత్ కుమార్ ఎన్నికయ్యారు.సెప్టెంబర్ 15,16 తేదీల్లో నెల్లూరు నగరంలో జరిగిన రాష్ట్ర నిర్మాణ మహాసభలు నిర్వహించారు.ఈ సభల్లో ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో,జిల్లాలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై పోరాటాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం 117 జీవో ను తెచ్చి పాఠశాలలను విలీనం చేసి, ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేసి, ప్రాథమిక స్థాయి విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ




వసతి గృహాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్న పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో అనేక ఉపాధ్యాయ,అధ్యాపక,ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు.విద్యారంగం సంక్షోభంలో పడుతుందని శాస్త్ర సాంకేతిక రంగాల పరంగా,రాజకీయ రంగాల గురించి ఆ విద్యార్థులను అభివృద్ధి పథంలో పాలక ప్రభుత్వాలు తమ పాలసీలు తయారు చేసే విధంగా మరియు విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిర్వహించే పోరాటాల్లో కీలకమైన పాత్ర పోషిస్తానని ఆయన తెలిపారు.

## క్రీడల్లో ఆళ్లగడ్డ విద్యార్థులు ప్రతిభ

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 19 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ మండలంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఆళ్లగడ్డ పట్నానికి చెందిన



గౌతమ్ మోడల్ స్కూల్ చెందిన విద్యార్థులు షటిల్ బ్యాట్మెంటన్ లొ విజయలక్ష్మి ఫాతిమా ,షాట్ పుట్ ,లాంగ్ జంప్ కే. భాస్కర్ విజయ్ విజయ్ విజేతలుగా నిలిచినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి చెన్నయ్య తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతూ పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రశాంతి, కరస్పాండెంట్ కె.విక్టరీ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..

## అహోబిలంలో వైభవంగా స్వాతి వేడుకలు

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 19విభారె న్యూస్ :- ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో స్వాతి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి.. ఉదయం స్వామి, అమ్మవారికి అభిషేకం పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా దిగువ అహోబిలం లోని ఆలయంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ ఆధ్వర్యంలో సుదర్శన హోమం నిర్వహించారు. అలాగే స్వాతి పురస్కరించుకొని అనేకమంది భక్తులు కాలినడకన నవ నరసింహ క్షేత్రాలను దర్శించుకున్నారు. కాలినడకన దర్శించుకున్న వారికి నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎగువ అహోబి క్షేత్రంలో భక్తులు క్యూలైన్లో వేచి ఉండి దర్శించుకున్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**